# సాగిపోవుడి

- సంపూర్ణులమగుటకు సాగిపోవుడి. హెబ్రీ 6:1
- దానినుండి తొలగి సాగిపోవుడి. సామెతలు. 4:15

## 1. అల్పవిశ్వాసివికాక, విశ్వాసముతో సాగిపోవాలి.

(మత్త 14:31) అల్పవిశ్వాసి అంటే స్వల్ప విశ్వాసం. విశ్వాసం ఉంది కాని అతికొద్ది విశ్వాసం, విశ్వాస పరిమాణం తక్కువ అని అర్థం, ప్రభువు నుండి గొప్ప కార్యాలు జరగాలన్నా, అసాధ్యములైనవి సాధ్యమవ్వాలన్నా విశ్వాసము బలమైనదై యుండాలి. మత్త 15:21-28; అల్పవిశ్వాసివై అపజయం పొందేకంటే ఈ సంవత్సరములో

విశ్వాసముతో విజయాన్ని చూడు.

## 2. స్థిరమైన బుద్ధి కలిగి ప్రార్థనలో మెలకువ కలిగి సాగిపోవాలి

( 1పేతు 4:7 , లూకా 21:34-36) ; క్రీస్తు ఈ సంవత్సరములోనైన రావచ్చు. కనుక ఆయన యెదుట సిగ్గు పడకుండా, నిర్దోషముగా నిలబడాలంటే, ప్రార్థనలో మెలకువగా ఉండాలి; శోధనలో ప్రవేశించకుండా ఉండాలంటే ప్రార్థనలో మెలకువ కలిగి జీవిస్తూ స్థిరమైన బుద్ధి కలిగి సాగిపొమ్ము..

## 3. దేవుని చిత్తము ఎరిగి ఆయన చిత్తమును నెరవేర్చుచూ సాగిపోవాలి

(ఎఫెసీ 4:17 ) నూతన సంవత్సరములో దేవుని చిత్తమేమైయున్నదో ప్రార్థించి, ఒక ప్రణాళిక కలిగి దేవుని ఆత్మతోనూ, కృపతోనూ నింపబడియుండుము; తండ్రి చిత్తమును జరిగించిన యేసువలె మనమునూ, ఆయన చిత్తమును నెరవేర్చుచూ, ఈ నూతన సంవత్సరములో సాగపోదాం. యోహాను 4:34, 8:29; మత్త 7:21.

## 4. ఫలించి అభివృద్ధి పొందు సాగిపోవాలి.

(ఆది. 1:23, లూకా 1921-9) ఈ సంవత్సరములో నీవు అన్ని విషయాలలో, ఆరోగ్యపరంగా, ఆర్థికంగా ఫలించాలని అభివృద్ధి పొందాలన్నదే దేవుని ఆశ, ఆత్మఫలములు మనలో ఫలించాలి. గలతీ 5:22, మత్త 3:10; క్రీస్తులో నిలిచియుంటేనే ఫలింపు. యోహాను 15:4.